పచ్చదనం, పరిశుభ్రతే ముఖ్యం

- వీటిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- ఇంటి ఆవరణలో చెత్తాచెదారాన్ని ఉంచొద్దు
- ఖమ్మం 'స్వచ్ఛదనం' కార్యక్రమంలో సీడీఎంఏ గౌతమ్
- డంపింగ్ యార్డు పరిశీలన.. అధికారులతో సమావేశం

'స్వచ్ఛదనం - పచ్చదనం' ర్యాలీని ప్రారంభిస్తున్న సీడీఎంఏ వీపీ గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 8: పచ్చదనం, పరిశుభ్రత ఎంతో ముఖ్యమని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) వీపీ గౌతమ్ పేర్కొన్నారు. అందుకని వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా పర్యటన నిమిత్తం గురువారం ఖమ్మానికి వచ్చిన ఆయన.. నగరంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తల్లిదండ్రులకు అర్థమయ్యేలా విద్యార్థులు చెప్పాలని సూచించారు. ఇంటి ప్రదేశాల్లో నీరు ఆగకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే రెండు రోజులపాటు డ్రైడే కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. కుండలు, గాబాలు, కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించుకొని పొడిగా ఉంచాలని సూచించారు. అనంతరం మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ.. డ్రైవ్ ఫ్రైడే కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని ప్రతీ వారం చేపట్టాలని, మొక్కుబడిగా కాకుండా కార్యదీక్షతో చేపట్టాలని నిర్వహించాలని ఆదేశించారు.

మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న వీపీ గౌతమ్

డంపింగ్ యార్డు పరిశీలన..

ఖమ్మంలో డంపింగ్ యార్డును సీడీఎంఏ వీపీ గౌతమ్ సందర్శించి అక్కడి బయోమైనింగ్‌ని పరిశీలించారు. బయో సాయిల్ ఇన్పుత్‌ను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం 'స్వచ్ఛదనం–పచ్చదనం'లో భాగంగా మెడికల్ కాలేజీలో మొక్కలు నాటారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, కేజీఎంసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ అధికారులతో సమావేశం..

తర్వాత కేఎంసీ కార్యాలయంలో నగర పాలక సంస్థ అధికారులతో సీడీఎంఏ వీపీ గౌతమ్ సమావేశమయ్యారు. ఆయా సెక్షన్లలో జరిగే పనులను పర్యవేక్షించారు. రెవెన్యూ కలెక్షన్, టౌన్ ప్లానింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హరితహారం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

జాతీయస్థాయి పోటీలకు 'త్రివేణి' విద్యార్థి ప్రాజెక్టు

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 8: జాతీయస్థాయి చిల్డ్రన్ సైన్స్ పోటీలకు ఖమ్మంలోని త్రివేణి పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. ఆ పాఠశాల విద్యార్థి డార్విన్ బాలాజీ రూపొందించిన ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చింది. ఈ నెల 27 నుంచి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. బాలాజీ చేసిన 'సొల్యూషన్స్ టు ద కన్వర్జేషన్ ఆఫ్ బయో డైవర్సిటీ ఫ్రోం ద గ్రానైట్ ఎగ్జాస్టర్స్' అనే ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుందని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గురువారం వివరించారు. కాగా, ప్రతిభ కనబర్చిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి – త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఫారెస్టు అధికారులు

పెనుబల్లి, ఆగస్టు 8: 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని వీఎం.బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీరక్షణ, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జీ.ఉమా చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అడవుల రక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామారావు, రవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జీ.ఉమా, డీవైఆర్‌వో పీ.సురేశ్‌కుమార్, ఎఫ్ఎస్‌వో కాలు, ఎఫ్‌బీవో ప్రసాదలింగం, కిషోర్, లావణ్య, మస్తాన్‌రావు, నాగరాజు పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఖమ్మం సిటీ/రఘునాథపాలెం, ఆగస్టు 8: తెలంగాణలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించి అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి అన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో రాష్ట్రాలకు అధికారాన్ని కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్రంలో ఆర్డినెన్స్ తీసుకురావాల్సిన బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. మాదిగలకు సరైన కోటా లభించే విధంగా పోరాటానికి సిద్ధం అవుతున్నామన్నారు. ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని జగ్జీవన్‌రామ్ భవనంలో జరిగే మాదిగ సంఘాల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, కొండారి వినాయకరావు, మట్టె గురుమూర్తి, చారి శ్రీరామ్, మీసాల మహేష్, నెమలి కిశోర్, సిద్ధార్థ పూలే, మాతంగి అనిల్, వేల్పుల మురళి, మందా ఉషా, మట్టె ఉపేందర్ పాల్గొన్నారు.

దళితబంధు యూనిట్ల పరిశీలన

చింతకాని, ఆగస్టు 8: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో దళితబంధు పథకం ద్వారా పొందిన యూనిట్లను ప్రత్యేకాధికారి సునీల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. గురువారం గ్రామంలోని ఎస్సీకాలనీల్లో పర్యటించి దళితుల స్థితిగతులను పరిశీలించి వారికి అందిన యూనిట్లు, వారికి ఇప్పటివరకు లభించిన ఆదాయం, ఖర్చులు, వనరులు లబ్ధిదారుల నుంచి సమాధానాలు రాబట్టారు. తొలుత కిరాణం, క్లాత్, రెడీమేడ్, డైరీ, గొర్రెల యూనిట్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మరో వారం రోజుల్లో రెండో విడుత దళితబంధు నిధులను ప్రభుత్వం విడుదల చేయనున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కమల ప్రణీత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోగా శ్యాంసన్

ముదిగొండ, ఆగస్టు 8: ఇన్‌చార్జి ఎంఈవోగా శ్యాంసన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంఈవో రామాచారి సెలవుపై వెళ్లడంతో శ్యాంసన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. పలువురు ఉపాధ్యాయులు ఆయన అభినందనలు తెలిపారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
రిజిస్టర్డ్ కార్యాలయం: 29/1, మొదటి అంతస్తు, సర్ ఎం.ఎన్. కృష్ణారావు రోడ్డు, బసవనగుడి, బెంగళూర్-560004.
CIN: L85110KA1987LC008699.
బ్రాంచ్ కార్యాలయం: ఇ.నం.158-1105, 1వ అంతస్తు, వరదయ్యనగర్, మమత హాస్పిటల్ రోడ్, ఖమ్మం-507002. ఇ-మెయిల్: khammam@canfinhomes.com, ఫోన్: 08742-298955, సెల్: 7625079213. వెబ్‌సైట్: www.canfinhomes.com

అనుబంధం - IV-A (రూల్ 8(6)లోని నిబంధనను పరిశీలించగలరు)

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 తోపాటుగా చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు జారీ చేయబడింది.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత/లు మరియు హామీదారుడు/లకు ప్రత్యేకించి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన స్థిరాస్తిని కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి వారు భౌతికంగా తమ స్వాధీనంలో తీసుకున్నారు, సదరు స్థిరాస్తిని తమరి వద్ద నుంచి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి వంగూరి నరేష్, తండ్రి: వి.రాములు మరియు వంగూరి నాగేంద్ర, భర్త: వి.నరేష్ వారి వద్ద 08-08-2024 నాటికి గల బకాయి రూ.32,24,977/- (ముప్పై రెండు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) తిరిగి రాబట్టుకునే క్రమంలో "ఎక్కడ ఎలా ఉందో అదే విధంగా", "ఏదైతే ఉన్నదో అదే", "ఏదైతే అక్కడ ఉన్నదో అదే" ప్రాతిపదికన 16-09-2024 తేదీన ఇ-వేలం నిర్వహించి విక్రయించనున్నారు. రిజర్వ్ ధర రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే).
స్థిరాస్తి వివరణ: ఖమ్మం-507003, ఖానాపురం రూరల్, పోలేపల్లి గ్రామంలోని కర్లగిరి వద్ద గల సర్వే నం.131 & 132లలోని ప్లాట్ నం.274, ఇ.నం.7-274, విస్తీర్ణం 125 చ.గ.లు గల యావదాస్తి మరియు ఇంటి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.273, దక్షిణం: ప్లాట్ నం.275, తూర్పు: ప్లాట్ నం.288, పశ్చిమం: 30 అ.ల వెడల్పు రోడ్డు.
తెలిసిన తాకట్టు ఋణభారాలు: లేవు
విక్రయానికి సంబంధించిన వివరాలు, షరతులు మరియు నిబంధనల కోసం దయచేసి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధికారిక వెబ్‌సైట్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద సందర్శించగలరు. ఇ-వేలంలో పాల్గొనేందుకు దయచేసి www.bankeauctionwizard.com లింక్ వద్ద దర్శించగలరు.
తేది: 08-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఖమ్మం కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME
★I, THURRAM NAGAMANI CHANGED MY NAME AS TURRAM NAGAMANI W/O.SODE CHAKRAPANI, R/O. Q.NO. D-29, APJENCO COLONY, PALONCHA -507115, BK DIST.
Kmm

డాక్యుమెంట్లు పోయినవి
ది.05-07-2024న మేము, ఖమ్మం జిల్లా, శ్రీనివాసనగర్ నుండి గాంధీచౌక్ వస్తుండగా మార్గమధ్యంలో మా ల్యాండ్ డాక్యుమెంట్లు పోయినవి. సదరు డాక్యుమెంట్ నెం.3126/2010, 1వ పుస్తకం, 26.10.2010న రిజిస్ట్రేషన్ దస్తావేజు మరియు దానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ దస్తావేజు నెం. 10811/2007, రిజిస్ట్రేషన్ తేది : 26.10.2010గా వున్నది. ఎవరికైనా డాక్యుమెంట్లు దొరికినచో సంప్రదించగలరు.
అనుములు వరలక్ష్మి, భర్త : దేవేంద్రచారి.
Cell :7731869248, 8688449137

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జక్కంపుడి దంపతులకు పలువురి నివాళి

జక్కంపుడి దంపతుల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తుమ్మల, నాయకులు

సత్తుపల్లి, ఆగస్టు 8 : తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జక్కంపుడి కృష్ణమూర్తి, ఆమె సతీమణి ప్రేమలత ఇటీవల మృతిచెందారు. గురువారం తల్లాడ ఆర్‌బీ.గార్డెన్స్‌లో జరిగిన సంస్మరణసభకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు రాందాస్‌నాయక్, కూనంనేని సాంబశివరావు హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. వారి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, డాక్టర్ మట్టా దయానంద్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 8: బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణకు జిల్లాలోని బీసీ నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్1 నుంచి నవంబర్ 30 వరకు 90 రోజులపాటు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఎల్‌జీ టెక్నికల్ స్కిల్ అకాడమీ ఈ శిక్షణ ఇస్తుందని చెప్పారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి ప్రతి నెలా రూ.4 వేల చొప్పున మూడు నెలలపాటు ఉపకార వేతనం అందుతుందని తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే అర్హులని చెప్పారు. ఈ నెల 9 నుంచి 24లోపు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9573859598 నెంబరులో సంప్రదించాలని కోరారు.

'సర్వజ్ఞ'లో వనమహోత్సవం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 8: ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాలలో గురువారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాల్గొని పూలు, పండ్ల మొక్కలు నాటారు. వాటి ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కే.నీలిమ మాట్లాడుతూ.. మొక్కల ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్క నాటి వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.

'పాటకు భావం ముఖ్యం'

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 8: మనో లయతో రాసేది పాట అని ప్రముఖ గజల్ రచయిత, వాగ్గేయకారుడు హెచ్ఎం వెంకటయ్య పేర్కొన్నారు. ఆ పాటకు రాగం, తాళం, భావం ఎంతో ముఖ్యమని అన్నారు. 'పాటపై మాట' అనే అంశంపై ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై పాట ప్రక్రియ గురించి వివరించారు. తెలంగాణ సాధనలో, ఇతర సామాజిక ఉద్యమాల్లో పాటే ప్రజల్ని కదిలించిందని గుర్తుచేశారు. వైస్ ప్రిన్సిపాల్ శాస్త్రి, అధ్యాపకులు రవికుమార్, సీతారాం, అనురాధ, కిరణ్‌కుమార్, కోటమ్మ, ఎంవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి విద్యాశిక్షణ పొందిన మహిళలకు రాతపరీక్ష

మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మధురవాణి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 8: సత్తుపల్లిలోని పీవీ.నరసింహారావు కాలనీ, ఎన్టీఆర్ నగర్, కిష్టారంలో గురువారం సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గంవర్క్, తదితర వృత్తి విద్య శిక్షణను 2023–24లో పూర్తి చేసిన మహిళలకు రాతపరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జీ.మధురవాణి, షాలేంరాజు ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు, వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలన్నారు. ఆర్థిక సంవత్సరం 2024–25 జలగంనగర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన టైలరింగ్, మగ్గంవర్క్ ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులలో చేరిన మహిళలు, గృహిణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంప్యూటర్ శిక్షణ పొందిన ఎన్టీర్‌నగర్ మహిళలకు కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జీ.మధురవాణీ, షాలేంరాజు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ సీనియర్ పీవో కే.దేవదాసు, కిష్టారం సీనియర్ పీవో విజయసందీప్, ఎన్.ఉషశ్రీ, పద్మజ , కోటిరెడ్డి, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ డీ.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామ ఉద్యోగ్ మహా విద్యాలయ అధికారి బీ.నరేష్, కొత్తగూడెం ఏరియా సేవాసమితి కోఆర్డినేటర్ సీ.హెచ్.సాగర్, 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కంటే నాగలక్ష్మి, పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో 22 వేతనాలివ్వాలి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 8 : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి అమలు చేయాలని, సింగరేణికి వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు వాటా ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకన్న, జీ.రామయ్య, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, నాయకులు ఎ.శరత్ మాట్లాడారు. కార్యక్రమంలో కే.పుల్లారావు, ఎస్.కే.లాల్‌మియా, దాసు, బాబు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ పొందిన రైతులకు రుణాలు ఇప్పించాలి

కొణిజర్ల, ఆగస్టు 8 : సహకార సంఘాల్లో రుణమాఫీ వచ్చిన సభ్యులకు తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ఇతర బ్యాంకుల్లో రుణాలు ఉన్న వారికి లోను మంజూరు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని గురువారం సొసైటీ చైర్మన్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. గోపవరం సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి సత్యనారాయణ, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురాం మంత్రిని కలిశారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

సత్తుపల్లి, ఆగస్టు 8: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను దూరం చేయవచ్చని మున్సిపల్ కమిషనర్ రవిబాబు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీతారాం అన్నా రు. గురువారం స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్‌నగర్, ఎన్టీఆర్‌నగర్, జంగాలకాలనీలో వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ జ్వర సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అవినాష్, ఏఎన్ఎంలు, ఆశాలు, మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

మధిర రూరల్..

మధిర రూరల్, ఆగస్టు 8: ప్రస్తుత వర్షాకాలం సీజనల్‌లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛదనం, పచ్చదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి, పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి మాలతి

తిరుమలాయపాలెం, ఆగస్టు 8: మండలంలోని జల్లేపల్లి, పాతర్లపాడులో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను జిల్లా వైద్యాధికారి మాలతి గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటా సర్వే జరిపి ఇళ్లలో, వీధుల్లో నిల్వ ఉన్న నీటిని తొలిగించారు. మురికి కాల్వలు, గుంతల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. మండల ప్రత్యేకాధికారి విజయనిర్మల, ఎంపీడీవో, ఎంపీవో పాల్గొన్నారు.

'ఎఫెక్ట్- క్రై ఆర్ట్‌ఫెస్ట్' ప్రారంభం

బోనకల్లు, ఆగస్టు 8: ఆడపిల్లలు సంపూర్ణ విద్యను పూర్తి చేసుకున్నప్పుడు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ అన్నారు. ఎఫెక్ట్–క్రై సంస్థ ఆధ్వర్యంలో 'పూరీ పడాయి.. దేశ్‌కి బలాయి' అనే ప్రోగ్రాంను స్థానిక మండల వనరుల కేంద్రం ఆవరణలో ప్రారంభించారు. ఎంపీడీవో వీవీఎస్ శాస్త్రీ, ఎస్సై కే మధుబాబు, విద్యాశాఖ నోడల్ అధికారి దామాల పుల్లయ్య, ఏపీఎం పద్మలత, ఎఫెర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేశ్ పాల్గొన్నారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండాలు విక్రయం

మధిర, ఆగస్టు 8: 'హర్ ఘర్‌కి తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని పోస్టాఫీసుల్లో జాతీయ జెండాలు విక్రయిస్తున్నట్లు మధిర పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు. గురువారం మధిర పోస్టాఫీసులో జాతీయజెండాలను ప్రదర్శించారు. పోస్టాఫీస్ పోర్టర్‌లో రూ.25తో చెల్లించి జాతీయ జెండా కోసం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలన్నారు. ఈ నెల 13 నుంచి 14వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంటాయన్నారు. మధిర సబ్‌పోస్టాఫీసు, బజార్ పోస్టాఫీసు, అన్ని గ్రామాల్లో బ్రాంచ్ పోస్టాఫీసుల్లో జెండాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

12న పాలిటెక్నిక్ స్పాట్ కౌన్సిలింగ్

మధిర, ఆగస్టు 8: పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు ఈ నెల 12న మధిర మండలం ఖాజీపురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో జరిగే స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని మధిర ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ సాం బయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెకానికల్, సివిల్ విభాగంలో సీట్లు కావాల్సిన విద్యార్థులు ఈ నెల 11వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 12వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్‌లో అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వ్యవసాయ బావిలో పడి యువకుడి మృతి

ముదిగొండ, అగస్టు 8: వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన మామిడి సాయి (22) గురువారం వారి పొలంలో వరి నాట్లు వేసేందుకు వెళ్లాడు. నాటు పూర్తయ్యాక సాయంత్రం ఇంటికి వచ్చే ముందు బావి వద్ద కాళ్లు కడుగుతుండగా జారి బావిలో పడి మునిగిపోయాడు. సాయికి ఈత రాకపోవడంతో చనిపోయాడు. ఒడ్డున ఉన్న వారు చూసి కేకలు వేయడంతో కొందరు బావిలోకి దిగి బయటకు తీసి చూడగా సాయి అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. తమ కళ్ల ముందే చేతికొచ్చిన కొడుకు మృతిచెందడంతో తల్లిదండ్రు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

డీసీఎంపై దుండగుల రాళ్ల దాడి..

రఘునాథపాలెం, ఆగస్టు 8: అర్ధరాత్రి డీసీఎంపై గుర్తు తెలియని దుండగులు రాళ్లతో దాడిచేశారు. ఈ ఘటన వైరా రోడ్డులో నూతన కలెక్టరేట్ సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భువనగిరి ప్రాంతానికి చెందిన డీసీఎం డ్రైవర్ రమేశ్ కిరాయి నిమిత్తం హైదరాబాద్ నుంచి వైజాగ్‌కు వెళ్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి కలెక్టరేట్ సమీపానికి చేరుకోగానే ఆటోలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా డీసీఎంను అడ్డుకొని డ్రైవర్ రమేశ్‌పై రాళ్లతో దాడి చేశాడు. అప్రమత్తమైన రమేశ్ వెంటనే డీసీఎంను ఖమ్మం వైపు మళ్లించాడు. అయినప్పటికీ దుండగులు సదరు డీసీఎంను వెంబడించారు. అదే మార్గంలో మరో లారీపైనా రాళ్లతో దాడి చేసినట్లు డీసీఎం డ్రైవర్ రమేశ్ తెలిపారు. జరిగిన ఘటనపై రమేశ్ ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దాడిలో రమేశ్ తలకు, చేతికి గాయాలయ్యాయి. డీసీఎం అద్దాలు ధ్వంసమయ్యాయి. అయితే దాడి రఘునాథపాలెం పరిధిలో జరగడంతో రమేశ్ ఫిర్యాదు మేరకు రఘునాథపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

బోనకల్లు, ఆగస్టు 8: సీజనల్ వ్యాధుల దృష్ట్యా విషజ్వరాల బారిన పడకుండా ఉండేందుకు మండలంలోని కలకోట గ్రామంలోగల మాలపల్లిలో మాలపల్లి పరిరక్షణ కమిటీ సభ్యులు, యూత్, పిల్లలు గురువారం కాలనీ అంతా శుభ్రం చేశారు. కార్యక్రమంలో మాలపల్లి పరిరక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ బందెల ముత్తయ్య, నాల్గోవ వార్డు మాజీ మెంబర్ ధర్నాసి ఆంజనేయులు, రేషన్‌డీలర్ సుంకర రామారావు, కే.శ్యాంబాబు, బండి రాజశేఖర్, వేము ప్రశాంత్, అబ్బూరి అజయ్, మేకల ప్రశాంత్, అబ్బు సందీప్, దుంపల శ్రీశాంత్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు బీఎస్‌పీ నేతల వినతి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్‌పీ నాయకులు

ఖమ్మం, ఆగస్టు 8: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో దొంగతనం నెపంతో ఓ దళిత మహిళపై పోలీస్ స్టేషన్‌లో అత్యంత పాశవికంగా దాడిచేసిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని బీఎస్‌పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఖమ్మం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌కు గురువారం వినతిపత్రం అందించారు.

బీబీసీకు సాగర్‌జలాలు విడుదల

బోనకల్లు, ఆగస్టు 8: బోనకల్లు బ్రాంచ్ కెనాల్(బీబీసీ) సాగర్‌జలాలను గురువారం విడుదల చేసినట్లు ఇరిగేషన్ డీఈ తమ్మారపు వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పాలేరుకు నాగార్జున సాగర్ జలాలను విడుదల చేశారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే బీబీసీకు ప్రస్తుతం 700 క్యూసెక్కుల నీటిని ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. రైతాంగం ఈ నీటిని సద్వినియోగం చేసుకొని వారి పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. రైతుల అవసరాల మేరకు 1100 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బోనాల జాతర

బోనాల జాతరలో భక్తులు

ఖమ్మం, ఆగస్టు 8: శ్రావణమాసం మొదటి గురువారం సందర్భంగా ఖమ్మంలో ముత్యాలమ్మ బోనాల జాతరను విశ్వహిందూ పరిషత్ బాధ్యులు నిర్వహించారు. శ్రీగణేశ్ బోనాల నిలయం వద్ద గల శ్రీవినాయక మందిరం దగ్గర నుంచి విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం బాధ్యులు 108 కళాశాలతో బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, నృత్యాలతో ప్రభుత్వ వైద్యశాల మీదుగా ముత్యాలమ్మ గుడికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి బోనాలను సమర్పించారు.

డిపాజిట్ లేకుండా అద్దెకు ఆర్టీసీ బస్సులు

సత్తుపల్లి, ఆగస్టు 8: వివాహాది శుభకార్యాలు, విహారయాత్రలకు, ఏ అవసరాలకైనా బుక్ చేసుకున్న బస్సులపై 10శాతం రాయితీ ఎటువంటి డిపాజిట్ లేకుండా ఇస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మీ తెలిపారు. గురువారం స్థానిక డిపో కార్యాలయంలో కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఎటువంటి డిపాజిట్ లేకుండా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ, ఏసీ బస్సులు సైతం అతితక్కువ ఛార్జీతో అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి డిపో ప్రాంత ప్రజలందరూ డిస్కౌంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9866619189, 9392089023, 7013867163 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, టీఐ సుబ్బారావు, స్టేషన్ మేనేజర్ చంద్రరావు, ఏడీసీ జగన్నాథం, విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు ఉన్నారు.

ఖమ్మంలో గ్రీన్ క్యాంపస్ విద్యార్థుల క్లబ్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 8: ఖమ్మంలో గ్రీన్ క్యాంపస్ విద్యార్థుల క్లబ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ జాకీరుల్లా తెలిపారు. మానవ మనుగడకు కీలకమైన పర్యావరణాన్ని పరిరక్షించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఇనిస్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంట్, కన్జర్వేషన్ అండ్ అడ్వకసీ సంస్థ బాధ్యులు ఖమ్మంలో క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్‌ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాగా, దీనికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం తమ కళాశాలలో ఆయన ఆవిష్కరించారు. కళాశాల అధ్యాపకులు, క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వీరభద్రరావు

కూసుమంచి, ఆగస్టు 8: కూసుమంచిలో కొత్తగా నిర్మించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వీరభద్రరావును నియమిస్తూ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. డీఐఈవో రవిబాబు ప్రిన్స్‌పాల్‌కు బాధ్యతలు అప్పగించి కళాశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు.

పోట్ల దంపతులకు సన్మానం

కొణిజర్ల, ఆగస్టు 8: కొణిజర్ల జడ్పీటీసీ పోట్ల కవిత పదవీకాలం పూర్తయిన సందర్భంగా గురువారం బీఆర్ఎస్ నాయకులు, గ్రామశాఖ నాయకులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పోట్ల కవిత దంపతులను సన్మానించారు. నాయకులు ప్రకాశ్, సోందు, రవిచందర్, గోపి, నరసింహారావు, దావ విజయ్, శంకర్‌రావు, వడ్లముడి సైదాబాబు, రాంబాబు, ప్రసాద్, బాలసాని, దేవళ్ల వీరన్న, అబ్దుల్, సతీశ్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన శ్రీమతి అయిల అన్నపూర్ణ, భర్త: నర్సింహారావు, Age: 56 సం॥, వృత్తి: గృహిణి, నివాసం: శ్రీనగర్ కాలనీ, ఖమ్మం సిటీ & జిల్లా గారు శ్రీమతి కొటేరు లక్ష్మి, భర్త: నర్సింహారెడ్డి, Age: 53 సం॥, నివాసం: శ్రీసిటీ, ఖమ్మం రూరల్ (మం), ఖమ్మం జిల్లా గారి స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నటువంటి ఈ క్రింద తెలుపబడిన ఖాళీస్థలంను నా క్లయింట్ కొనుగోలు చేయుటకు అంగీకరించి కొంత ధనమును బయానాగా చెల్లించినారు. కావున, ఇట్టి షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఏమైనా అభ్యంతర, ఆక్షేపణలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు. ఆ తరువాత వచ్చు ఎట్టి అభ్యంతర, ఆక్షేపణలు అన్నియూ చెల్లనేరవు. తదుపరి నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు.
షెడ్యూల్ ఆస్తి: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల బుర్‌హాన్‌పురంలోని సర్వే నెం. 70, 77, ప్లాట్ నెం. 3 పార్ట్ గల ఇట్టి స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** 30 అడుగుల రోడ్, **పడమర:** D.నర్సయ్యగారి భూమి, ఉత్తరం: 3 పార్ట్, **దక్షిణం:** D.నారాయణగారి భూమి.
బొడ్డు ఉపేందర్, న్యాయవాది
ఖమ్మం, **సెల్: 9440677971.**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616